RNI-TELTEL/2017/72695

5 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :182

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ..

### సెప్టెంబర్ 16, 17 తేదీల్లో సోనియా అధ్యక్షతన సమావేశాలు

- తొలిరోజు సీడబ్ల్యూసీ మెంబర్స్‌తో భేటీ
- రెండో రోజు పీసీసీ చీఫ్‌లు, సీఎల్పీ లీడర్లతో సమావేశం
- 17న సాయంత్రం పరేడ్ గ్రౌండ్స్‌లో
- 'తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవం' పేరిట భారీ సభ
- 5 గ్యారెంటీలను ప్రకటించనున్న సోనియాగాంధీ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలకు తొలిసారి హైదరాబాద్ వేదిక కానుంది. ఈ నెల 16, 17న రెండు రోజుల పాటు ఈ మీటింగ్స్ జరుగనున్నాయి. 200 మందికిపైగా కాంగ్రెస్ జాతీయ స్థాయి నేతలు, అన్ని రాష్ట్రాల పీసీసీ చీఫ్‌లు, సీఎల్పీ నేతలు, పార్లమెంట్ నియోజకవర్గాల ఆఫీస్ బేరర్లు హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) అధ్యక్షురాలు సోనియా గాంధీ అధ్యక్షతన ఈ సమావేశాలను నిర్వహించనున్నారు. తొలిరోజు సీడబ్ల్యూసీ మెంబర్లు, శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితుల ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌తో మీటింగ్ ఉంటుంది. రెండో రోజు అన్ని రాష్ట్రాల పీసీసీ చీఫ్‌లు, సీఎల్పీ నేతలు, పార్లమెంటరీ పార్టీ ఆఫీస్ బేరర్లతో సమావేశం ఉంటుంది. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) కేసీ వేణుగోపాల్ సోమవారం ఢిల్లీలో ఈ ప్రకటన చేశారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ సమావేశాలను నిర్వహించనున్నట్టు చెప్పారు.

**భారీ బహిరంగ సభ**

సీడబ్ల్యూసీ సమావేశాల్లో భాగంగానే సెప్టెంబర్ 17' వేడుకలను ఏఐసీసీ, పీసీసీ నేతలు ఘనంగా నిర్వహించనున్నారు. ఆ రోజు సాయంత్రం 'తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవం' పేరిట పరేడ్? గ్రౌండ్స్?లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారు. సభా వేదిక వద్దకు ర్యాలీగా సీడబ్ల్యూసీ సభ్యులు, పార్టీ నేతలు తరలి వెళ్లనున్నారు. ర్యాలీని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ బహిరంగ సభలోనే సోనియాగాంధీ నేతృత్వంలో '5 గ్యారెంటీ'లను ప్రకటించనున్నారు. అభయహస్తం (ఎస్సీ, ఎస్టీలకు ఆర్థిక సాయం), సామాజిక పింఛన్లు, గృహ లక్ష్మి, రుణమాఫీ, ఉద్యోగాలకు సంబంధించిన గ్యారెంటీలను సభలో ప్రకటిస్తారని తెలిసింది. అయితే, ఇదే పూర్తి మేనిఫెస్టో కాదని, ఎన్నికల టైం వరకు మరిన్ని అంశాలతో పూర్తి స్థాయి మేనిఫెస్టోనూ ప్రకటించే అవకాశాలు ఉన్నాయని పార్టీ నేతలు చెప్తున్నారు.

**తాజ్ కృష్ణ హోటల్‌లో నిర్వహణ**

సీడబ్ల్యూసీ సమావేశాలు హైదరాబాద్?లో జరగనున్నప్పటికీ.. వేదిక మాత్రం ఇంకా ఖరారు కాలేదు. మూడు వేదికలను పరిశీలిస్తున్నట్టు పార్టీ నేతలు చెప్తున్నారు. శంషాబాద్‌లోని నొవొటెల్ హోటల్‌లో చేపట్టాలని భావించినప్పటికీ అది దూరమవుతుందన్న ఉద్దేశంతో సిటీలోని స్టార్? హోటల్?లోనే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. తాజ్? కృష్ణ హోటల్?ను పరిశీలిస్తున్నట్టు సమాచారం. అతిథులకు తాజ్? డెక్కన్?, తాజ్? బంజారా హోటల్స్?లో బస కల్పించేందుకు యోచిస్తున్నట్టు

వివరాలు 2లో..



## ఉదయనిధి తల నరికితే రూ.10 కోట్లు

### ఉదయనిధి కామెంట్లపై రగడ.. దేశవ్యాప్తంగా బీజేపీ, హిందూ సంఘాల నిరసనలు

### మళ్లీ.. మళ్లీ అంటానన్న ఉదయనిధి.. తాను అన్నదాంట్లో తప్పేం లేదంటూ సమర్థన

### 'ఇండియా' గెలవకపోతే దేశమంతా మణిపూరే: స్టాలిన్

### ఉదయనిధి.. ఓ హిట్లర్: బొమ్మై

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సనాతన ధర్మాన్ని ఉద్దేశిస్తూ డీఎంకే లీడర్ ఉదయనిధి స్టాలిన్ చేసిన కామెంట్లపై దేశవ్యాప్తంగా రగడ కొనసాగుతున్నది. ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఉదయనిధి తీరుపై బీజేపీ లీడర్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. హిందూవాద సంఘాలు కూడా ఉదయనిధిపై మండిపడుతున్నాయి. సారీ చెప్పేదే లేదని ఉదయనిధి తెగేసి చెప్పడం... కొడుకు చేసిన కామెంట్లలో తప్పేం లేదంటూ తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ప్రకటించడంతో బీజేపీ లీడర్లు మరింత గుస్సా అవుతున్నారు. పలు రాష్ట్రాల్లో బీజేపీ, హిందూవాద సంఘాల లీడర్లు

వివరాలు 2లో..



## మళ్లీ మళ్లీ అదే అంటా

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సనాతన ధర్మాన్మి నిర్మూలించాలంటూ తాను చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా కలకలం రేపుతుండడంపై ఉదయనిధి స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. సోమవారమిక్కడ విలేకరులతో మాట్లాడుతూ.. తాను మళ్లీ మళ్లీ అవే మాటలంటానని స్పష్టం చేశారు. తాను ఏ మతానికీ వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. తనకు అన్ని మతాలూ ఒక్కటేనని, ఒకే కులం - ఒకే దైవం అన్నదే తన పాలసీ అని పేర్కొన్నారు. 'కొందరు ద్రావిడ సిద్ధాంతాలను నాశనం

వివరాలు 2లో..



## బీసీలకు 60 నుంచి 70 సీట్లు ఇస్తం

### ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి

- వట్టే జానయ్య యాదవ్ కు ప్రాణహాని ఉంది
- ఇంటెలిజెన్స్ కేసీఆర్ ఇంటి కోసమే పనిచేస్తోంది
- అందుకే పోలీసు అధికారి దుగ్యాల ప్రణీత్ రావుకు ప్రమోషన్
- ఆయన ప్రమోషన్ మీద విచారణ జరగాలి
- బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

వివరాలు 2లో..

## చంద్రుడిపై లేచి.. మళ్లీ దిగిన విక్రమ్




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చంద్రుడిపై విక్రమ్ ల్యాండర్ మరోమారు విజయవంతంగా దిగింది.. ఇప్పటికే అక్కడ దిగిన ల్యాండర్?ను ఇస్రో సైంటిస్టులు పైకెగరవేసి కొద్దిగా పక్కకు జరిపి ల్యాండ్ చేశారు. చంద్రయాన్ %--%3 ప్రాజెక్టులో ఇది కూడా ఓ కీలక ప్రయోగమే. అయితే, దీని గురించి ఇస్రో ముందుగా వెల్లడించలేదు. ఇలా ల్యాండర్?ను పైకి ఎగరవేసి దింపడాన్ని హాప్ టెస్ట్ అంటారని, భవిష్యత్తులో చేపట్టబోయే ప్రాజెక్టులకు ఇదే కీలకమని సైంటిస్టులు చెబుతున్నారు. చంద్రుడి ఉపరితలం నుంచి నమూనాలు సేకరించడం, మానవ సహిత ప్రయోగాలకు ఇదొక ప్రయోగాత్మక పరీక్షవంటిదని వివరించారు. ల్యాండర్ ను సేఫ్‌గా దించడంతో పాటు మిషన్ పూర్తయ్యాక తిరిగి తీసుకురావడం సాధ్యమేనా కాదా అనేది ఈ పరీక్ష అసలు ఉద్దేశమని తెలిపారు. ఈ పరీక్షలో విక్రమ్ ల్యాండర్ విజయం సాధించిందని పేర్కొన్నారు. విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ ను చంద్రుడి పైకి పంపించిన లక్ష్యం ఇప్పటికే నెరవేరిందని సైంటిస్టులు తెలిపారు. దీంతోపాటు చంద్రుడిపై పగటి

వివరాలు 2లో..

- హాప్ టెస్టును విజయవంతంగా పూర్తిచేసిన ఇస్రో
- 40 సెం.మీ. పైకి ఎగిరి 40 సెం.మీ. పక్కన దిగిన ల్యాండర్
- పేలోడ్ లను స్విచ్ఛాఫ్ చేసి ల్యాండర్‌ను స్లీప్ మోడ్?లోకి పంపిన సైంటిస్టులు
- ఈ నెల 22 న మళ్లీ నిద్రలేస్తాయని ఆశాభావం వ్యక్తంచేసిన ఇస్రో



## నేడు, రేపు కుండపోత

### 11 జిల్లాలకు అతి భారీ వర్ష సూచన

### మిగిలిన అన్ని జిల్లాల్లో భారీ వానలు

### బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే చాన్స్

### రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం జోరు వాన

### నిజామాబాద్ జిల్లా మోపాల్‌లో 14 సెం.మీ.

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ వ్యాప్తంగా జోరు వాన కురుస్తోంది. ఉపరితల ఆవర్తనంతో ఆదివారం మొదలైన వర్షం తెరిపినివ్వకుండా పడుతూనే ఉంది. సోమవారం ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, రంగా రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో కుండపోత కురిసింది.

వివరాలు 2లో..

## జీ20 సమిట్‌కు జిన్‌పింగ్ వస్తలే.. చైనా విదేశాంగ శాఖ క్లారిటీ

### ప్రధాని లీ కియాంగ్ బృందం వస్తున్నట్లు వెల్లడి

### జిన్‌పింగ్ గైర్హాజరీ ఎందుకనేది మాత్రం చెప్పలే

### ఈ నెల 9, 10 తేదీల్లో ఢిల్లీలో జీ20 సమిట్

### ఇప్పటికే రాలేనని చెప్పిన పుతిన్

### రెండ్రోజుల ముందే రానున్న బైడెన్

వివరాలు 2లో..




## గద్వాల్ ఎమ్మెల్యేగా డీకే అరుణ..

### ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** డీకే అరుణ ఎమ్మెల్యే ఎన్నిక వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. గద్వాల్ ఎమ్మెల్యేగా డీకే అరుణను గుర్తించాలంటూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇటీవల గద్వాల్ ఎమ్మెల్యేగా డీకే అరుణను గుర్తిస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.

వివరాలు 2లో..



## కొంతమంది పార్టీని వీడితే నష్టమేమీ లేదు



- అభివృద్ధి మంత్రంతో తాము వచ్చే ఎన్నికలకు వెళ్తామన్న మంత్రి
- గ్రూప్ రాజకీయాలు ఇష్టం లేదని వ్యాఖ్య
- ఆర్టీసీని తన చేతుల మీదుగా విలీనం చేయడం గొప్ప వరమన్న మంత్రి

వివరాలు 2లో..

# జీ20 సమిట్‌కు జిన్‌పింగ్ వస్తలే.. చైనా విదేశాంగ శాఖ క్లారిటీ

**బీజింగ్:** ఢిల్లీలో జరగనున్న 18వ జీ20 సమిట్‌కు చైనా ప్రెసిడెంట్ జిన్‌పింగ్ హాజరుకావడం లేదు. ఈ విషయాన్ని చైనా విదేశాంగ శాఖ సోమవారం అధికారికంగా ప్రకటించింది. ప్రధాని లీ కియాంగ్ ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం ఈ సమిట్‌కు హాజరుకానుందని వెల్లడించింది. అయితే, జిన్‌పింగ్ ఎందుకు రావట్లేదనే దానికి మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. జీ20 సమిట్ తొలిసారిగా ఇండియాలో ఈ నెల 9, 10 తేదీల్లో ఢిల్లీలో జరగనుంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వ ఆహ్వానం మేరకు.. జీ20 సమిట్‌కు తమ ప్రధాని లీ కియాంగ్ హాజరవుతారని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ చెప్పారు. అయితే హై ప్రొఫైల్ కాన్‌క్లేవ్‌కు జిన్‌పింగ్ ఎందుకు రావట్లేదనేది చెప్పలేదు.

మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. "జీ20 సమిట్ గురించి నేను ఇప్పటికే ప్రకటన చేశాను. నాకు తెలిసిన సమాచారాన్ని మీతో పంచుకున్నాను. అంతర్జాతీయ ఆర్థిక సహకారానికి జీ 20 అనేది ప్రీమియర్ ఫోరమ్. చైనా ఇందుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది. జీ20 యాక్టివిటీస్‌లో చురుగ్గా పాల్గొంటున్నది. ఈ ఏడాది జరిగే సమిట్‌లో చైనా అభిప్రాయాలను, ప్రతిపాదనలను ప్రధాని లీ కియాంగ్ పంచుకుంటారు. జీ20 దేశాల మధ్య మరింత సంఘీభావం, సహకారం ఉండేలా ప్రోత్సహిస్తారు. ప్రపంచ ఆర్థిక, అభివృద్ధి సవాళ్లకు ఉమ్మడి ప్రతిస్పందన గురించి చర్చిస్తారు. జీ20 సమిట్‌ను విజయవంతం చేసేందుకు కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా కోలుకునేందుకు, సుస్థిర అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు

**రెడీగా ఉన్నాం" అని చెప్పుకొచ్చారు.**

**ఆసియాన్‌కూ దుమ్మా**

ఆసియన్ (అసోసియేషన్ ఆఫ్ సౌత్‌ఈస్ట్ ఆసియన్ నేషన్స్), ఈస్ట్ ఆసియా సమిట్స్?కు కూడా జిన్‌పింగ్ వెళ్లడంలేదు. ఇండోనేసియాలోని జకార్తాలో ఈ నెల 5 నుంచి 8 వరకు జరిగే ఆసియన్ సమిట్‌కూ ప్రధాని లీ కియాంగ్ వెళ్తున్నారు. జకార్తాలో ఈస్ట్ ఆసియా సదస్సుకు హాజరైన తర్వాత.. ఇండియాకు లీ కియాంగ్ బయల్దేరి రానున్నారు. 2021లో చైనా కరోనా ఆంక్షల నేపథ్యంలో.. ఆ ఏడాది ఇటలీలో జరిగిన జీ20 సమిట్‌కు జిన్‌పింగ్ వెళ్లలేదు. ఇక ఢిల్లీలో జరిగే జీ20 సమిట్‌కు పుతిన్ కూడా రావడంలేదు. ఈసారి పుతిన్ తన తరఫున ఫారిన్

**మినిస్టర్ సెర్గీయ్ లావ్రోవ్‌ను పంపుతున్నారు.**

**వస్తున్నది వీళ్లే**

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయెల్ మేక్రాన్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్, జర్మన్ చాన్స్‌లర్ ఓలాఫ్ స్కాల్జ్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిద, బ్రెజిల్ ప్రెసిడెంట్ లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వ తదితరులు జీ20 సమిట్‌కు రానున్నట్లు ఆయా దేశాలు అధికారికంగా ప్రకటించాయి.

**నేతలు రాకపోవడం మామూలే!**

నేతలు గైర్హాజరు కావడం మామూలేనని ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఏటా జరిగే గ్లోబల్ సమిట్స్ లో అటెండెన్స్ మారుతుంటుందని, సభ్య దేశాల నేతలందరూ హాజరు కావడం చాలా తక్కువ సందర్భాల్లోనే జరుగుతుందని వివరించాయి. కొన్ని సార్లు టైమ్ కూడా కీలక పాత్ర పోషిస్తుందని, బిజీ షెడ్యూల్ వల్ల రాలేకపోవచ్చని వెల్లడించాయి. నేతల గైర్హాజరు.. ఆతిథ్య దేశంపై ఎలాంటి ప్రభావం చూపబోదని తెలిపాయి. "2008 నుంచి 17 సమిట్స్ జరిగాయి. 2018 నుంచి ఇప్పటిదాకా ఒక్కసారి కూడా అన్ని దేశాలు హాజరుకాలేదు" అని చెప్పాయి. ఇండియా, కెనడా, జర్మనీ, ఇటలీ, సౌత్ కొరియా, టర్కీ (తుర్కియే), బ్రిటన్, అమెరికా, యూరోపియన్ యూనియన్ మాత్రమే ప్రతి సమిట్‌కు తమ దేశాధినేతను పంపాయని వివరించాయి.

# చంద్రుడిపై లేచి.. మళ్లీ దిగిన విక్రమ్

- మొదటి పేజి తరువాయి

సమయం పూర్తవుతున్న క్రమంలో ల్యాండర్ ను కూడా స్లీప్ మోడ్ లోకి పంపించినట్లు ఇస్రో సైంటిస్టులు పేర్కొన్నారు. విక్రమ్ ల్యాండర్ రిసీవర్లు మినహా మిగతా పేలోడ్లను ఆఫ్? చేసినట్లు వివరించారు. శనివారమే ప్రజ్ఞాన్ రోవర్ ను స్లీప్ మోడ్ లోకి పంపించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ల్యాండర్, రోవర్ లతో పాటు వాటిలోని పేలోడ్లు కూడా పూర్తి ఆరోగ్యంగా ఉన్నాయని చెప్పారు. ఈ నెల 22 న చంద్రుడిపై మళ్లీ సూర్యోదయం కానుందని, అప్పుడు విక్రమ్, ప్రజ్ఞాన్ నిద్రలేస్తాయని సైంటిస్టులు ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఈ నెల 22న ఏం జరగనుంది..?**

విక్రమ్ ల్యాండర్ దిగిన చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద ప్రస్తుతం సాయంకాలం.. సూర్యుడు అస్తమించడంతో అక్కడి ఉష్ణోగ్రతలు మైనస్ లలో నమోదవుతుంటాయి. గరిష్టంగా మైనస్ 200 వరకు టెంపరేచర్ నమోదు కావొచ్చని ఇస్రో సైంటిస్టులు తెలిపారు. అంత తక్కువ ఉష్ణోగ్రతల వద్ద ల్యాండర్, రోవర్ లలోని బ్యాటరీలు పూర్తిగా డ్రై అయ్యే ప్రమాదం ఉంది. ఈ నెల 22 న అక్కడ మళ్లీ సూర్యోదయం కానుంది. అప్పటికి ల్యాండర్, రోవర్ పాడవకుండా ఉంటే సౌర ఫలకల ద్వారా శక్తి పుంజుకుని మళ్లీ యాక్టివ్ అవుతాయని చెప్పారు.

ఇప్పటికే మిషన్ ఆబ్జెక్ట్ లు పూర్తయిన క్రమంలో ల్యాండర్, రోవర్ నిద్రలేవక పోయినా వచ్చిన నష్టమేమీ లేదని వివరించారు. చంద్రుడిపై భారతదేశ అతిథులుగా అవి అలాగే ఉండిపోతాయని పేర్కొన్నారు. ఒకవేళ తిరిగి యాక్టివ్ గా మారితే మాత్రం చంద్రయాన్ %--%3 ప్రాజెక్టుకు బూస్టర్ లాంటిదని అన్నారు. ఈ నెల 22 తర్వాత విక్రమ్, ప్రజ్ఞాన్ యాక్టివ్ గా మారితే వాటిని మరోచోటికి తరలించి ఇప్పటి వరకు జరిపిన ప్రయోగాలనే మరోమారు నిర్వహిస్తామని ఇస్రో ఓ ప్రకటనలో వెల్లడించింది. ఆ రెండింటిలో శక్తి పూర్తిగా అడుగంటేదాకా ఇదే ప్రయోగాన్ని నిర్వహిస్తామని చెప్పింది. తాజాగా జరిపిన హాప్ టెస్ట్ కు సంబంధించిన వీడియోను కూడా ఇస్రో ట్వీట్ చేసింది.

హాప్ టెస్ట్ జరిగిందిలా..

శివశక్తి పాయింట్?లో దిగిన విక్రమ్ ల్యాండర్?ను ఇస్రో సైంటిస్టులు తిరిగి ఆన్ చేశారు. రాకెట్లు మండించడం ద్వారా ల్యాండర్?ను పైకి లేపి, కొద్దిగా పక్కకు జరిపి ల్యాండ్ చేశారు. ఉన్నచోటి నుంచి పైకెగిరి బ్యాలెన్స్ కోల్పోకుండా తన కాళ్లపై తను నిలబడడమే హాప్ టెస్ట్.. ఈ టెస్ట్?లో భాగంగా విక్రమ్ ల్యాండర్ 40 సెంటీమీటర్లు పైకి ఎగిరి 30 నుంచి 40 సెంటీమీటర్ల దూరంలో మళ్లీ విజయవంతంగా ల్యాండ్ అయిందని ఇస్రో సైంటిస్టులు తెలిపారు..

# కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర లీగల్ సెల్ ఇన్చార్జిగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఐతనబోయిన రామారావు...

**కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్....**

**హైదరాబాద్, సెప్టెంబర్ 4,(శుభ తెలంగాణ)** కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్ బీసీ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర లీగల్ సెల్ ఇన్చార్జిగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది అయిన ఐతనబోయిన రామారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పిట్ల నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నేటి నుంచి సంస్థకు సంబంధించిన ఎదుగుదలకు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ చేసిన సేవ కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్ళేందుకు సంస్థకు న్యాయపరమైన సలహాలు సూచనలు ఇచ్చేందుకు ప్రముఖ హైకోర్టు న్యాయవాదైన ఐతనబోయిన రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఐతనబోయిన రామారావు మాట్లాడుతూ కొరివి కృష్ణ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నాగేష్ ముదిరాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటానని ఇంత పెద్ద బాధ్యతను అందించినందుకు మరొకసారి కృతజ్ఞతలు తెలుపుతూ సంస్థకు సంబంధించి న్యాయపరమైన సేవలకు ఎల్లప్పుడూ ముందుంటానని సంస్థ ఎదుగుదలకు తోడ్పడుతానని కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ చేసిన సేవలను రాష్ట్ర ప్రజలకు తెలియజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.



# ఘనంగా మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజ్ ఓరియంటేషన్ డే వేడుకలు...






**దుండిగాల్, సెప్టెంబర్ 4,(శుభ తెలంగాణ)** మేడ్చల్ జిల్లా దుండిగాల్ లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజ్ ఆధ్వర్యంలో ఘనంగా ఓరియంటేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఎంఎల్ఆర్ఐటి కళాశాలలో ప్రవేశం పొందిన బీ. టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఆర్ ఐ టి కళాశాల కార్యదర్శి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల2005 లో ప్రారంభం అయింది అని మొదటి నుండి ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తూ ప్రవేశం పొందిన ప్రతీ విద్యార్థికి క్యాంపస్ ప్లేస్మెంట్స్ కల్పించాలనే లక్ష్యంతో ముందుకు వెళు_న్నామని అలాగే ఇప్పటి వరకు 15 వెయ్యిల పైచిలుకు విద్యార్థులు ప్రాంగణ నియామకాలలో ఎంపికయ్యారు అని తల్లిదండ్రుల నమ్మకాన్ని తాము నిల బెట్టుకున్నామని అన్నారు. వివిధ మల్టీ నేషనల్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు నియామకాలు సాధిస్తున్నామని తెలిపారు. 5 లక్షలనుడి 58 లక్షల వార్షిక వేతనాలతో తమ ఎం ఎల్ ఆర్ ఐ టి విద్యార్థులు క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి,ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీనివాస రావు, డైరెక్టర్ అనుశ్రేయా రెడ్డి, కోశాధికారి మర్రి మామతా రెడ్డి ,వివిధ విభాగాల అధిపతులు ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గద్వాల్ ఎమ్మెల్యేగా డీకే అరుణ..

- మొదటి పేజి తరువాయి

కాగా, ఈ తీర్పును అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయానికి ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. గద్వాల నుంచి డీకే అరుణ ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లుగా ప్రచురించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయానికి కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశం చేసింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీకి లేఖ రాశారు. ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తదుపరి గెజిట్లో ప్రచురించాలని ఈ లేఖలో కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. కాగా, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల్ నియోజకవర్గం నుండి బరిలోకి దిగిన డీకే అరుణ సమీప బీఆర్ఎస్ ప్రత్యర్థి కృష్ణమోహన్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే, ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్‌కు సమర్పించే అఫిడవిట్‌లో కృష్ణమోహన్ రెడ్డి తప్పుడు సమాచారం ఇచ్చారని డీకే అరుణ హైకోర్టును ఆశ్రయించారు. కృష్ణమోహన్ రెడ్డి ఎన్నికను సవాల్ చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుదీర్ఘ విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిపై హైకోర్టు అనర్హత వేటు వేసింది. ఆయన ఎన్నిక చెల్లదని.. గద్వాల్ ఎమ్మెల్యేగా డీకే అరుణ గుర్తిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పును అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయాన్ని ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.

# మళ్లీ మళ్లీ అదే అంటా

- మొదటి పేజి తరువాయి

చేయాలని, కమ్యూనిజాన్ని నిర్మూలించాలని చెబుతుంటారు. అంటే డీఎంకే శ్రేణులను, కమ్యూనిస్టు కార్యకర్తలను హతమార్చాలని వారు పిలుపిచ్చినట్లు అనుకోవాలా? ప్రధాని మోదీ కూడా 'కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటూ చెబుతుంటారు. అంటే కాంగ్రెసవారిని హతమార్చాలని అర్థం కాదు కదా! తప్పుడు వార్తలను వ్యాపింపజేయడం బీజేపీకి అలవాటే. మళ్లీ మళ్లీ అవే మాటలంటాను. ఒక్క హిందూయిజమే కాదు.. అన్ని మతాల గురించీ మాట్లాడాను' అని చెప్పారు.

# బీసీలకు 60 నుంచి 70 సీట్లు ఇస్తం

**హైదరాబాద్ :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు 60 నుంచి 70 సీట్లను కేటాయిస్తామని బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. త్వరలోనే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తా మని చెప్పారు. ఇవాళ బీఎస్పీ రాష్ట్ర కార్యా యలంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి చీకటి దందాను అడ్డుకున్నందుకే సూర్యాపేటలో బీసీ నేతవట్టే జానయ్యయాదవ్ పై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. వట్టే జానయ్య యాదవ్ కు మంత్రి జగదీశ్ రెడ్డితో ప్రాణ హానీ ఉందన్నారు. వట్టే జానయ్య యాదవ్ పి.డి కేసు నమోదు చేసేందకు పోలీసలు కుట్రలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ పాలనలో బీసీ నాయకులపై దాడులు పెరిగాయని ఆరోపించారు. బీఆర్ఎస్ లోని బీసీ నేతలు ముఖ్యమంత్రి కేసీఆర్ పై తిరుగుబాటు చేయాలని ఆర్ఎస్పీ పిలుపుని చ్చారు. ఇంటలిజెన్స్ అధికారులు కేసీఆర్ఇంటికి కోసమే పనిచేస్తున్నారన్నారు. ప్ర భుత్వం ప్రతిపక్ష నేతల మొబైల్ ఫోన్లు ప్రభు త్వం ట్యాప్ చేస్తున్నదని చెప్పారు. ప్రతిపక్ష నేతల మొబైల్ ఫోన్లు ట్యాప్ చేసినందుకే పోలీసు అధికారి దుగ్యాల ప్రణీత్ రావు కు ప్రమోషన్ ఇచ్చారని ఆర్ఎస్పీ ఆరోపించా రు. పోలీసు అధికారి దుగ్యాల ప్రణీత్ రావు ప్రమోషన్ పై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 30 వేల ఎకరాల పేదల అసైన్డ్ భూములను బలవంతంగా గుంజు కుటుందన్నారు.

# కొంతమంది పార్టీని వీడితే నష్టమేమీ లేదు

**హైదరాబాద్ :**కొంతమంది పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టమేమీలేదని తెలంగాణ రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. తమ బలం కేసీఆరే అన్నారు. తనకు గ్రూప్ రాజకీయాలు ఇష్టం లేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే ముందుకు సాగుతామన్నారు. అభివృద్ధి మంత్రంతో తాము రానున్న ఎన్నికలకు వెళ్తామన్నారు. గత ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి బీఆర్ఎస్ ఒకటే స్థానం పొందిందని, ఈసారి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి మెజార్టీ స్థానాలను గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఆర్టీసీని తన చేతుల మీదుగా విలీనం చేయడం గొప్ప వరమన్నారు.

# హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ..

- మొదటి పేజి తరువాయి

పార్టీ వర్గాలు చెప్తున్నాయి. బుధ వారం కేసీ వేణుగోపాల్? హైదరాబాద్?కు వస్తున్నారని, ఆ రోజే వేదికను ఖరారు చేస్తారని పీసీసీ చీఫ్? రేవంత్?రెడ్డి చెప్పారు. సమావేశాల తేదీలు కన్ఫర్మ్? కాగానే.. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్?చార్జ్? మాణిక్? రావు ఠాక్రేతో రేవంత్?రెడ్డి భేటీ అయ్యారు. బహిరంగ సభను నిర్వ హించే పరేడ్? గ్రౌండ్?ను ఏఐసీసీ సెక్రటరీలతో కలిసి రేవంత్, ఠాక్రే పరిశీలించారు. సభ నిర్వహణకు అనుమ తి కోసం మూడు రోజుల కిందటే పోలీసులకు అప్లై చేసినట్టు నేతలు చెప్తున్నారు. కాగా, సీడబ్ల్యూసీ సమావేశాల నేపథ్యంలో మంగళవారం పీసీసీ చీఫ్? నేతృత్వంలో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నారు. పార్టీ నేతలంతా హాజరు కావాలని పార్టీ వర్కింగ్? ప్రెసిడెంట్? మహేశ్? కుమార్? గౌడ్? సూచించారు.

# నేడు, రేపు కుండపోత

- మొదటి పేజి తరువాయి

మిగిలిన జిల్లాల్లోనూ విస్తారంగా వర్షాలు పడ్డాయి. దీంతో పలు ప్రాంతాల్లో వాగులు పొంగి, మరి కొన్ని చోట్ల రోడ్లు తెగి రాకపోకలు నిలిచిపోయాయి. పలు చోట్ల పొలాలు నీట మునిగాయి. మంగళ, బుధ వారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ, హనుమకొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మంచిర్యాల, జగిత్యాల, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మిగిలిన అన్ని జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తాయంటూ యెల్లో అలర్ట్ ఇచ్చింది. అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. సముద్ర మట్టానికి 7.6 కి.మీ. ఎత్తులో కొనసాగుతూ ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. దీని ప్రభావంతో వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో రాబోయే 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ ఆవర్తనం నుంచి తెలంగాణ వరకు, ఉత్తరాంధ్ర తీరం మీదుగా సముద్ర మట్టానికి 1.5 కి.మీ. ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని తెలిపింది.

# కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా పాపభతని సామ్యూల్ రోల్లిన్....

**కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్....**



**హైదరాబాద్, సెప్టెంబర్ 4,(శుభ తెలంగాణ)**కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా పాపభతని సామ్యూల్ రోల్లిన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కొరవి కృష్ణా ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు. సోమవారం హైదరాబాద్ లోని బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్ ప్రకటించారు. ఈ సందర్భంగా కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ న్యాయవాది పాపభతని సామ్యూల్ రోల్లిన్ సంస్థకు న్యాయపరమైన సలహాలు,సూచనలు,సహాయ, సహకారాలు అందించాలని కోరారు. అనంతరం న్యాయవాది సామ్యూల్ రోల్లిన్ మాట్లాడుతూ కొరివి కృష్ణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్ కి తనకు ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వారు పెట్టుకున్న నమ్మకాన్ని వందకు వందశాతం నిలబెట్టుకుంటానని సంస్థ కావాల్సిన న్యాయపరమైన అంశాలపై పూర్తిగా సహకరిస్తానని కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తానని వారి యొక్క గొప్పతనాన్ని ప్రజలకు చెప్పేందుకు ప్రయత్నిస్తానని అన్నారు

# ఉదయనిధి తల నరికితే రూ.10 కోట్లు

- మొదటి పేజి తరువాయి

ఉదయనిధి స్టాలిన్?పై పోలీస్ స్టేషన్లలో కంప్లైంట్లు చేస్తున్నారు.

సనాతన ధర్మం.. సమానత్వం, సామాజిక న్యాయానికి విరుద్ధమని, దాన్ని నిర్మూలించాలని ఉదయనిధి కామెంట్లు చేశారు. సనాతన ధర్మాన్ని కరోనా వైరస్, మలేరియా, డెంగ్యూ జ్వరాలతో పోల్చారు. అలాంటి వాటిని వ్యతిరేకించొద్దని.. పూర్తిగా నాశనం చేయాలని పిలుపునిచ్చారు. రాజస్థాన్ పర్యటనలో ఉన్న రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ ఈ గొడవపై స్పందించారు. సోనియా, రాహుల్, అశోక్ గెహ్లాట్ ఎందుకు సైలెంట్?గా ఉన్నారని ప్రశ్నించారు. ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశప్రజలే బుద్ధి చెప్తారని విమర్శించారు.

హిందూ మతాన్ని లక్ష్యంగా చేసేందుకే ఇండియా కూటమి ముంబైలో సమావేశమైందా? అని కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, నితీశ్?కుమార్, మమతా బెనర్జీ లాంటి లీడర్లు ఓట్ల కోసం హిందువుల మనోభావాలతో ఆడుకోవద్దని సూచించారు. వందల ఏండ్ల ఇస్లామిక్ పాలన కూడా సనాతన ధర్మాన్ని నిర్మూలించలేకపోయిందన్నారు. సనాతన ధర్మంపై దాడి.. ప్రతిపక్షాల కుట్రలో భాగమే అని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ముంబైలో ఇండియా కూటమి ఎజెండా తయారు చేసిందని, దేశ వ్యాప్తంగా ఇది అమలు చేసేందుకు చూస్తున్నదని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్?వాల్ విమర్శించారు.

# గీత కార్మికుల ప్రమాద నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.




**శుభ తెలంగాణ :**వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ మోకులు వెంటనే ఇవ్వాలి.
తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్.
సెప్టెంబర్ 22న చలో హైదరాబాద్
తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయి. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది కాళ్లు చేతులు విరగడం, నడుము పడిపోవడం చనిపోవడం జరుగుతుంది. రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు. అందుకని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలి. ప్రమాదం జరగకుండా సేఫ్టీ మోకులు ఉచితంగా అందరికీ ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో ఈ నెల 22 వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టాలని గీత కార్మికులకు పిలుపునిచ్చింది.
ఈరోజు సెప్టెంబర్ 4 న సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాదులో జరిగింది.
ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ మాట్లాడుతూ
కల్లుగీత కార్మికులు తమ బ్రతుకుతెరువు కోసం వృత్తి ప్రమాదమైనప్పటికీ చేస్తున్నారని సంవత్సరానికి సుమారు 550 మంది చెట్టుపై నుంచి పడుతున్నారని కాళ్లు చేతులు విరుగుతున్నాయన్నారు. 180 మంది చనిపోతున్నారని ఇంత ప్రమాదం ఏ వృత్తిలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిని కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని అన్నారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ అధ్యక్షులు, మంత్రివర్యులు కేటీఆర్ ప్రమాదాలు నివారించే చర్యలు తీసుకుంటామని, గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు ఇస్తామని, లిక్కర్ షాపులు సొసైటీలకు ఇస్తామని తదితర గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వాటిని నేటి వరకు అమలు చేయలేదు. ఇటీవల జరిగిన లిక్కర్ షాప్ టెండర్ల లో సొసైటీలకు రిజర్వేషన్స్ కల్పించకుండా పాత పద్ధతినే కొనసాగించారు. మోపెడ్ లు ఇస్తారని గత రెండు సంవత్సరాల నుండి ఆశతో ఎదురుచూస్తున్న గీత కార్మికులకు నిరాశ మిగిలింది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల ప్రకటించిన గీతన్న బీమా అమలు చేయాలని, ప్రస్తుతం ఇస్తున్న ఎక్స్ గ్రేషియా యధావిధిగా ఇవ్వాలని, పెన్షన్ 5000 లకు పెంచాలని అన్నారు. సొసైటీలకు భూమి కల్లు కు మార్కెట్, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ కి 5 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.
2023- 24 లో గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. జీవో నెంబర్ 5 ప్రకారం కల్లుగీత వృత్తి చేస్తున్న వారందరికీ లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహకారం అందించాలని అన్నారు.
పై డిమాండ్లు పరిష్కారం చేయాలని జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు వేలాదిమంది గీత కార్మికులతో ధర్నాలు నిర్వహించామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే సెప్టెంబర్ 22 వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. దీనికి రాష్ట్రంలోని గీత కార్మికులందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
ఇంకా ఈ సమావేశంలో
రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లూరి గోవిందు,గౌని వెంకన్న, బాల్నె వెంకటమల్లయ్య, వి. వెంకటనర్సయ్య, పామనగుళ్ళ అచ్చాలు కార్యదర్శులు , యస్. రమేష్ గౌడ్, బూడిద గోపి, బండ కింది అరుణ్, గాలి అంజయ్య, మడ్డి అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతా:-సీనియర్ నాయకులు జిమ్మి దేవేందర్.



**శుభ తెలంగాణ :**రంగారెడ్డి జిల్లా మాజీ డి.సి.సి అధ్యక్షులు,బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు.పెద్దలు కె.యం.ప్రతాప్ ని సోమవారం నాడు కొంపల్లి మాజీ సర్పంచ్ భర్త మాజీ వార్డు సభ్యులు. సీనియర్ నాయకులు జిమ్మి దేవేందర్.కాంగ్రెస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు భైరీ ప్రశాంత్ గౌడ్ లు తన నివాసంలోని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. అనంతరం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కార్మికుల సమస్య పై వారికి విన్నవించారు. కొంపల్లి లో గల ప్రతాప్ ఫుడ్ ప్యాకేజీ లో గత 17 సంవత్సరాల నుండి పనిచెస్తున్న సుమారు 107 మంది కాంట్రాక్ట్ కార్మికులను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కంపెనీలో నుండి తొలగించగా
వారికి న్యాయం చేకూర్చమని ప్రతాప్ ని కొరారు. వెంటనే స్పందించిన అయన రంగారెడ్డి జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కి ఫోన్ ద్వారా కార్మికుల సమస్యను వివరించారు. ప్రతాప్ ఫుడ్ ప్యాకేజీ కంపెనీ యాజమాన్యం కార్మిక చట్ట వ్యతిరేక చర్యలు చేపడుతున్నారని ఎలాంటి కారణాలు లేకుండా కార్మికులను తొలగించారని కార్మికులకు మీ యొక్క కార్మిక చట్ట ప్రకారం న్యాయం చెయ్యమని కోరారు.కార్మికులంత
ఐకమత్యంతో కలిసి ఉండాలన్ని అధైర్య పడొద్దన్నారు,కార్మికులకు అండగా తాను వెన్నంటు ఉంటానని హామి ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిమ్మీ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మల్లారెడ్డి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



**శుభ తెలంగాణ** :చౌదరిగూడ గ్రామం లో మేడ్చల్ జిల్లా కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, మల్లారెడ్డి ట్రస్ట్ ద్వారా చౌదరిగూడ గ్రామ పరిధిలో అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబ సభ్యులకు సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ చేతులమీదుగా చౌదరిగూడలో మల్లేపల్లి లక్ష్మీ,మక్త గ్రామం లో కుర్ర లక్ష్మయ్య, ఎల్లమ్మ కాలనీ ఓల్డ్ ఏజ్ హోం లో సరోజ విరి కుటుంబాలకు సర్పంచ్ చేతుల మీదగా ఒక్కొక కుటుంబానికి 5000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు మంద స్వామీదాస్, బి అర్ ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు మంగా,గ్రామ శాఖ అధ్యక్షులు చింతపంటి లింగం యాదవ్, మల్లారెడ్డి ట్రస్ట్ సభ్యులు గోవింద్,నాయకులు పాలడుగు సందీప్ రెడ్డి, ఎనుతుల నాగేష్, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్వర్ణకారులను ఆదుకోవాలి: కందుకూరి కిషోర్




**చౌటుప్పల్ .సెప్టెంబర్ 4 శుభ తెలంగాణ :**రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద సోమవారం స్వర్ణకారులు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని స్వర్ణకార సంఘం అధ్యక్షులు కందుకూరి కిషోర్ ఆధ్వర్యంలో స్వర్ణకారులు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్వర్ణకారుల సమస్యలు వెంటనే తీర్చాలని అన్నారు. స్వర్ణకారులకు స్వర్ణకార బందు పథకాన్ని ప్రవేశపెట్టి ఆదుకోవాలని కోరారు. అర్హులైన స్వర్ణకారులకు 15 లక్షల రూపాయలు వరకు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు నెలకు 4000 రూపాయలు పెన్షన్స్ సౌకర్యాలని కల్పించాలని కోరారు .ఈ కార్యక్రమంలో స్వర్ణకార గౌరవాధ్యక్షులు లక్ష్మీనారాయణ చారి, దాసోజు సంపూర్ణ చారి, పాండు చారి, దాసోజు వెంకట చారి, నగేష్, వెంకటేశ్వర్లు, శేషు, ప్రసాద్, శ్రీనివాస చారి, అజయ్, విజయ్ సతీష్, రాచకొండ దశరథ తదితర స్వర్ణకారులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఉప్పల ట్రస్ట్ సహాయం..




**నిరంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన కడారి మహేష్ పదిరోజుల క్రితం నర్సంపల్లి ఆర్కపల్లి మధ్య మార్గంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొట్టడంతో తలకు గాయాలు కావడంతో బి.ఎన్.రెడ్డి నగర్ లో మ్యాక్స్ కుర్ హాస్పిటల్ ట్రీట్మెంట్ పొందుతున్న కడారి మహేష్ కు వైద్యం కోసం నర్సంపల్లి సర్పంచ్ హనుమాన్ నాయక్ ద్వారా విషయం తెలుసుకున్న %దీ.=.వా% రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి %ఓ.జ్..ఎ% ఉప్పల వెంకటేష్ గారు తన ట్రస్టు ద్వారా తన పెద్ద కుమారుడు డాక్టర్ అఖిల్ ద్వారా మహేష్ తండ్రి కడారి యాదయ్య కు 10,000 రూపాయల చెక్కు హాస్పిటల్ ఖర్చులకోసం ఇవ్వడం జరిగింది
ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ నర్సంపల్లి సర్పంచ్ హనుమాన్ రాథోడ్ కామెల కుమారస్వామి, కడారి జంగయ్య, పోలే రాంబాబు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సంతాపం.

జిల్లా కో ఆప్షన్ ఎండి ఖాసీం.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :**అందరితో కలిసి మెలిసి ఆప్యాయతతో అనురాగాలతో పలకరించే ఆ తల్లి గూడూరు మండలం మట్టేవాడ గ్రామంలో ఇడంపాక.పద్మ అకాల మరణం చెందడంతో మహబూబాబాద్ జిల్లా కో ఆప్షన్ ఎండి ఖాసీం పద్మ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అందరితో కలిసి మెలిసి తిరిగే ఆ తల్లి మళ్ళీ కనపడదు అంటూ తీరని లోటుగా మిగిల్చిన విషాదం ఆ గ్రామంలో చోటు చేసుకున్నది. కొడుకులతో బిడ్డలతో అన్నదమ్ములతో అక్కచెల్లెళ్లతో కలిసిమెలిసి కష్టసుఖాలలో పాలుపంచుకున్న ఆ తల్లి పద్మ మంచితనం ప్రేమానురాగాలు అందరికీ పంచి కుటుంబ సభ్యులకు తీరని కన్నీటి శోఖం మిగిల్చిందని ఎండి కాసిం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.గ్రామ సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ రేగా వెంకటేశ్వర్లు పటేల్, బిజ్జ నరసయ్య, బి ఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలకుంట వెంకటేష్, గ్రామ కో ఆప్షన్ సభ్యులు జాఫర్, బి ఆర్ఎస్ నాయకులు బుడిగ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగోని రమేష్ గౌడ్ ను అభినందించిన సురభి దివేది



**శుభ తెలంగాణ :.** యువజన కాంగ్రెస్ డోర్ టు డోర్ క్యాంపెనింగ్ పర్ఫామెన్స్ లో తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచిన యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ఎలక్టేడ్ ఉపాధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్ ని యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి దివేది, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఖలీద్ సోమవారం గాంధీభవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ గౌడ్ ని అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి సురభి దివేది మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు.

## ధర్మాపూర్ లో తాగినీటి గోస తీర్చాలని ప్రజలు కోరారు

- పలుమారు చెప్పిన పట్టించుకోని గ్రామ సర్పంచ్



సెప్టెంబర్ 5
**రాయికోడ్ శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రం పరిధిలోని ధర్మాపూర్ గ్రామంలో గత వారం రోజులుగా ట్రాన్స్ఫారం చెడిపోవడంతో గ్రామ సర్పంచ్ చెప్పినా వినిపించకపోవడంతో, పంచాయతీ కార్యదర్శి ట్యాంకర్ తో సప్లై చేసినప్పటికీ చాలీచాలని నీటితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ,బావుల వద్ద నుండి సైకిల్ మోటార్ల పైన తెచ్చుకుని తాగునీటిగోస తీర్చుకుంటున్నరు, ఇప్పటికైనా చెడిపోయినటువంటి ట్రాన్స్ఫారం ని వెంటనే మరమ్మత్తులు చేసి పై అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు,

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన బలరాం నాయక్.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎప్పుడు ఎప్పుడో ఎదురుచూస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు అందరికీ శుభవార్తగా సోమవారం రోజున మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. మొదటగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు కాంగ్రెస్ జెండా ఎగురవేసి నినాదాలతో గూడూరు మండల కేంద్రం కాంగ్రెస్ కార్యకర్తలకు నిండిపోయింది. అంగరంగ వైభవంగా పార్టీ కార్యాలన్నీ రూపుదిద్దుకొని భారీగా కార్యకర్తలు తరలి రావడంతో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నామని గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్ నాయక్ అన్నారు. బలరాం నాయక్ కార్యక్రమంలో మాట్లాడుతూ నేషనల్ హైవే సిసి రోడ్లు మహబూబాబాద్ జిల్లాకు డ్రింకింగ్ వాటర్ తన హయాంలోనే సాధించుకున్నామని టిఆర్ఎస్ పార్టీ ఏది కూడా చేయలేదని గొప్పలు చెప్పుకుంటుందని బలరాం నాయక్ అన్నారు. ప్రతి పనిలో కాంగ్రెస్ పార్టీ ముందుండి పార్టీ కార్యకర్తలను ప్రజలందరికీ సహాయపడే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ఆదుకునే విధంగా ఉన్నదని ప్రజలు ఈసారి మానుకోట గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని బలరాం నాయక్ కోరారు బలరాం నాయక్ మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రజలకు కావాల్సిన పథకాలను ప్రవేశపెడుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పథకాలను అమలు చేస్తుందని యూత్ డిక్లరేషన్ మహిళలకు కావాల్సిన పథకాలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని బలరాం నాయక్ అన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు నునావత్ రమేష్ నాయక్, మాజీ అధ్యక్షులు కత్తి స్వామి,జిల్లా మహిళా అధ్యక్షురాలు నునావత్ రాధ, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి యాకూబ్ పాషా, టౌన్ అధ్యక్షులు రసూల్, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, మండల యూత్ అధ్యక్షులు చంటి స్వామి, వార్డ్ మెంబర్ రాస మల్ల యాకయ్య, గంగయ్య, బుర్ర అనిల్, జన్ను రాజు, హెచ్ మనోజ్, సతీష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జై కేసారం గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాను





నూతన రేషన్ దుకాణం ప్రారంభం

**1.50 కోట్లతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన**

**ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**.జై కేసారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నెల రోజుల్లో గ్రామ రూపురేఖలు మారుస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో హెచ్ఎండిఏ నిధులు రూ. 1.50కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అంతకు ముందు గ్రామమంతా కాలినడకన కలియతిరిగారు. గ్రామస్తులతో, మహిళలతో, వృద్ధులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధులన్నీ తిరుగుతూ సీసీ రోడ్లు లేని వీధులను గుర్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జై కేసారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ప్రస్తుతం రూ. 1.50కోట్లతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు శ్రీకారం చుట్టామన్నారు. గ్రామాల అభివృద్ధి ఒక్క బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల తర్వాత నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను వేగవంతంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఇంకా అవసరమైతే అదనంగా రూ. 50లక్షల నిధులు వెచ్చిస్తానన్నారు. రాబోయే నెలన్నర రోజుల్లో జైకేసారం గ్రామ రూపురేఖలు మారడం ఖాయమన్నారు. అనంతరం జై కేసారం గ్రామపంచాయతీ పరిధిలోని అసోనిగూడెం గ్రామంలో నూతన రేషన్ దుకాణం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్, జై కేసారం గ్రామ సర్పంచ్ కొర్పురి సైదులు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొడ్డి లింగస్వామి, కార్యదర్శి కే జంగయ్య, వార్డు సభ్యులు నీల, అలివేలు, సింగల్ విండో డైరెక్టర్ దొడ్డి శ్రీశైలం, మండల కమిటీ సభ్యులు దొడ్డి మల్లేష్, సామిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, బి.ఆర్.ఎస్ యూత్ అధ్యక్షులు కట్టా రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాగన్న దర్వాజ పోచమ్మ తల్లి పలారం బండి ఊరేగింపు



**శుభ తెలంగాణ :**హైదరాబాద్ ను మించి హనుమకొండలో బోనాల పండుగ హాజరై అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన యువనేత 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ మన ఆచార, సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ... పాడి పంటలు, పిల్లలు, పెద్దలు చల్లగా ఉండాలని, ప్రకృతి ప్రశాంతంగా ఉండాలని అమ్మవారిని పూజించి నైవేద్యం రూపంలో బోనం సమర్పించడం మన బోనాల పండుగ ప్రత్యేకత.. అందులో భాగంగానే హనుమకొండలోని రాగన్న దర్వాజ పోచమ్మ బోనాలను ఉత్సవ కమిటీ సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు.రాత్రి 8 గంటలకు అమ్మవారిని పలారం బండిలో వీధుల్లో ఊరేగించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ , స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ మరియు పలువురు ప్రముఖులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. యువతలో ఉత్సాహాన్ని నింపుతూ ఊరేగింపు ప్రారంభం నుండి ముగింపు వరకు వారితో కలిసి అభినవ్ భాస్కర్ నడిశారు.ఈ సందర్భంగా పలువురిని ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ ఫోటోలు దిగారు.. కొందరు కాలనీ ప్రజలు స్వాగతం పలుకుతూ శాలువలు కప్పారు.. అనంతరం అశేషంగా హాజరైన యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడారు... హైదరాబాద్ స్థాయిని అధిగమిస్తూ మన హనుమకొండలో రాగన్న దర్వాజ బోనాలు నిర్వహించడం అభినందనీయమని అందుకు విశేష కృషి చేసిన కమిటీ సభ్యులు అరవింద్, బంటి, సుశీల్, సాయిరాజ్, లింగం, అఖిల్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ నెల 10న తమ వడ్డేపల్లి బోనాల పండుగ కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తామని మీరందరూ కూడా హాజరు కావాలని అభినవ్ భాస్కర్ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ కొండ శ్రీను, బిఆరెస్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, బి.ఆర్.ఎస్ నాయకులు శిరీష్ స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండో విడత గొర్రెల పంపిణీ చేసిన ఎంపీపీ



**సెప్టెంబర్ 4 రాయికో్ శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు 12 యూనిట్లను గొర్రెలను సోమవారం ఎంపీపీ మమత అశోక్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, లబ్ధిదారులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకంలో భాగంగా గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేయడం చాలా సంతో కరమని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలోఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్,మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శంకర్,వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం, గ్రామ అధ్యక్షులు మల్లేశం, యూత్ అధ్యక్షులు శివశంకర్, లబ్ధిదారులు పాల్గొన్నారు,

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఎమ్మెల్యే గాదరి కిషోర్



**శుభ తెలంగాణ :**అడ్డగూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, ?33 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభం మరియు ?10 లక్షల రూపాయలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం పనులకు తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుని విగ్రహం ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని సబ్బండ వర్గాల ప్రజలకు అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక ఆర్టికల్స్ ఉపయోగపడుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంబేద్కర్ చిన్న రాష్ట్రాలకు అనుకూలంగా రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను స్ఫూర్తిగా తీసుకొని కేసీఆర్ 14 సంవత్సరాలు కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మైసమ్మ గుడికి 25 వేల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య,జడ్పిటిసి జ్యోతి అయోధ్య, మోత్కూరు మున్సిపాలిటీ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి,మార్కెట్ చైర్మన్ యాకూబ్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడీ ప్రభాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేంద్ర నాథ్,సర్పంచ్ పరమేష్,పంచాయతీ కార్యదర్శి మార్తా నరేష్,నూక కిరణ్,సత్యం గౌడ్, మెట్టు భాస్కర్ రెడ్డి, వివిధ గ్రామాల ఎంపిటిసి,సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు,అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చిన పని చేస్తా.

- కాంగ్రెస్ జిల్లా నాయకులు రాయపురం సాంబయ్య.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :** గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 8 మంది అభ్యర్థుల పేర్లలో రాయపురం సాంబయ్య ఈ విస్తృత సమావేశంలో పాల్గొని పత్రికా ముఖంగా ప్రజలకు ఎల్లవేళలా గత పది సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఒక్క పౌరునికి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ చేసిన మేలు ఎన్నో ఉన్నాయని చెప్పుకోవచ్చు అని అన్నారు. అలాగే అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన 8 మంది సభ్యులలో రాయపురం సాంబయ్య ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి పేరును కూడా కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా సహాయ సహకారాలు నా వంతు ఎల్లప్పుడూ ఉంటాయని అధిష్టానం మేరకు ఎవరిని ప్రకటించిన కూడా సేవలు చేయడానికి ముందు ఉంటానని రాయపురం సాంబయ్య పత్రికా ప్రకటనలో తెలిపారు.

# మధు యాష్కీ కి వ్యతిరేకంగా ఎల్బీనగర్ కాంగ్రెస్ పేరుతో గాంధీ భవన్ సమీపంలో వెలిసిన పోస్టర్లను ఖండించిన మల్ రెడ్డి రాంరెడ్డి



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 04 శుభ తెలంగాణ :**సోమవరం చైతన్యపురిలోని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధులు యోగేశ్వర్ రెడ్డి, సంకేపల్లి సుధీర్ రెడ్డి హాజరయ్యి మధు యాష్కీ కి వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్లను ఖండించారు. ఈ సమావేశంలో మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ కి వ్యతిరేకంగా ఇలా పోస్టర్లు వేయడం హేయమైన చర్య అని అన్నారు. ఎవరు ఇలాంటి పనులు చేసినా ఉపేక్షించేది లేదన్నారు. ఎల్బీనగర్ కాంగ్రెస్ లో నేతల మధ్య చిచ్చు పెట్టడానికే బీఆర్ఎస్ వాళ్లు ఇలా చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం కావడంతో బీఆర్ఎస్ నాయకుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి అన్నారు. అందుకే ఇలాంటి చర్యలు చేస్తున్నారని, ఇకముందు ఇలాంటివి జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహా యాదవ్, జైపాల్ రెడ్డి, గోవర్దన్, గద్దగూటి స్వామి ముదిరాజ్, శ్రీనివాస్, ఫాయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

- అందజేసిన మాజీ సర్పంచ్ రాజునాయక్, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి
- వైద్య ఖర్చులకోసం తక్షణ సాయం 10వేల రూపాయలు అందివేత
- పేదలకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందిస్తాం





**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన కందుకూరి రాములమ్మ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురై ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ ఆస్పత్రిలో ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకొని మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజునాయక్, ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి ఆసుపత్రిలో రాములమ్మని పరామర్శించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. సహాయం అందించిన వారికి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కందికంటి రాందాస్, మూలి ఎలీషా, యంజాల చంద్రకాంత్, యంజాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్పేట్ గ్రామంలో నాభిశిల (బొడ్రాయి) పునఃప్రతిష్ట : హాజరైన టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి



**అబ్దుల్లాపూర్మెట్, సెప్టెంబర్ 04 శుభ తెలంగాణ :**పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్పేట్ గ్రామం నాభిశిల (బొడ్రాయి) పునఃప్రతిష్ట పూజ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇసి శేఖర్ గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పంది పెంటయ్య, కౌన్సిలర్లు చల్లూరి మురళీధర్ రెడ్డి, పసుల రాజేందర్, పండుగుల జయశ్రీ రాజు, విద్యవిజయందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు శంకర్ గౌడ్, సబితా శ్రీనివాస్ గౌడ్, కిసాన్ సెల్ వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నరేష్, సంజీవ దేసారం మధు గిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ భాజపా టికెట్ కు దరఖాస్తు

- నియోజకవర్గంలో భాజపా జెండా ఎగరవేస్తాం
- నియోజకవర్గ ఆశావాహులు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**డోర్నకల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే టికెట్ కు నియోజకవర్గ ఆశావాహులు, బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్ దరఖాస్తు సమర్పించారు. సోమవారం హైదరాబాద్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులతో కలిసి ఆయన దరఖాస్తు సమర్పించారు. పార్టీ చరిత్రలోనే బీజేపీ పార్టీలో తొలిసారి అభ్యర్థుల ఎంపికకు దరఖాస్తులు స్వీకరించింది. బీజేపీ అభ్యర్థుల ఎంపికలో సరికొత్త సంప్రదాయంగా చెప్పవచ్చు. డోర్నకల్ నియోజకవర్గంలో కొత్త, పాత క్యాడర్ లేకుండా వివిధ పార్టీల నుండి ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో చేరికలతో నియోజకవర్గ ఊపందుకుందని పలువురు పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. అనంతరం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో బూత్ లెవల్ కమిటీల పైన పూర్తి స్థాయిలో దృష్టి సారించామని అలాగే కీలక నేతలు , కార్యకర్తలను పార్టీలో చేర్చుకునేందుకు కసరత్తులు ప్రారంభించామని చేరికలు కూడా పెద్ద సంఖ్యలోనే ఉన్నాయని కచ్చితంగా డోర్నకల్ గడ్డ పైన కాషాయ జెండా ఎగరవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొనతం పెంటయ్య, కురవి మండల అధ్యక్షుడు నాగరాజు, చిన్నగూడూరు మండల అధ్యక్షుడు బోయిని యాకన్న, డోర్నకల్ మండల అధ్యక్షుడు నగేష్, నర్సింహులపేట మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, మరిపెడ మండల అధ్యక్షుడు రమేష్, బిజెపి నాయకులు రెహమాన్, రెడ్డి, తదితరులు ఉన్నారు.

# దేశం శక్తివంతంగా ఉండాలంటే మహిళలను కాపాడుకోవాలి

## విహెచ్పి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ సునీత రామ్మోహన్ రెడ్డి




కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ చైర్మన్ అనుమోజు రామాచారి

### దేశాభివృద్ధి కోసం యువత పాత్ర ఎంతైనా అవసరం

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** భారతదేశం శక్తివంతంగా నిర్మాణం కావాలంటే బాలికలను, మహిళలను కాపాడుకోవాలని వి హెచ్ పి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ సునీత రామ్మోహన్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పి బి గార్డెన్ లో యువ సంఘర్షణ ఫౌండేషన్ చైర్మన్ అనుమోజు రామాచారి ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థినీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ చైతన్య ప్రేరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ కుటుంబంలోని పెద్దలు, తల్లిదండ్రులు చిన్నప్పటినుండి తమ పిల్లలకు కుటుంబ వ్యవస్థపై, కట్టుబట్టు వ్యవహారాలపై, విద్య వారి భవిష్యత్తుపై అవగాహన కల్పిస్తూ వారిని సరైన మార్గంలో నిలపాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులు కూడా ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ విద్యను అభ్యసించాలని తెలిపారు. యువతీ యువకులు దేశం కోసం సన్మార్గంలో నడవాలంటే ఉపాధ్యాయుల పాత్ర కూడా చాలా అవసరమని అన్నారు. అనంతరం యువ సంఘర్షణ ఫౌండేషన్ చైర్మన్ అనుమోజు రామాచారి మాట్లాడుతూ విద్యార్థులు దేశం కోసం మానసిక ధైర్యంతో, స్వాతంత్ర్య స్ఫూర్తితో ముందుకు వెళుతూ నచ్చిన రంగాన్ని ఎంచుకొని దేశాభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. ముఖ్యంగా అమ్మాయిలు పరిస్థితులను బట్టి ధైర్యంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివేకనంద కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అనుముల శ్రీనివాసు, సుదర్శన్, భాతరాజు సంపత్ ,కార్తీక్ ,జ్యోతి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధులో వివక్షను ఖండిస్తున్నాం

- బీఎస్పీ ఇంఛార్జి అందోజు శంకరా చారి



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** ప్రజలను స్వయం ప్రతిపత్తి తో ఎదిగే ఆలోచన చేయకుండా అనేక రకాల బంధు పథకాల పేరుమీద అహంకార పాలకులు అడుక్కునే సమాజాన్ని తయారుచేసే కుట్రచేస్తున్నారాన్నరని బీఎస్పీ ఇన్చార్జి ఆందోజు భిక్షమాచారి అన్నారు. జెండాలు మోసినవారితో పాటు ఏ అండా లేని పేద వారికి కూడా పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో 66వ బూత్ కమిటీని నిర్మాణం చేసి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళిత బంధు నిరంతర ప్రక్రియ అనే మాటతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం ఈ తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని దుయ్యబట్టారు. భూమిలేని నిరుపేదలు, భర్తలేని వితంతువులు, పని లేని కుటుంబాలు, ఒంటరి మహిళలు, నిరుద్యోగులు ఎంతోమంది దళిత కుటుంబాలలో ఉన్నారని వారిని చూడకుండా కనీసం ఒక సర్వే చేయకుండా నిజమైన అర్హులని గుర్తించకుండా నాయకుల కాళ్లు ఎవరి మొక్కితే వారికే కేటాయిస్తుండడం చాలా బాధాకరంగ ఉందని విచారణ వ్యక్తం చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలను కూడా దళిత బంధు ఇప్పిస్తామని చెప్పి మోసపూరిత మాటలతో వారి పార్టీలోకి రావాలని మా పార్టీలోకి వస్తేనే ఈ పథకం ఇస్తామని ఇతర పార్టీలో ఉన్నవారికి ఇవ్వమని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఇది ప్రభుత్వ పథకమా లేక కేసీఆర్ కుటుంబ పథకం తేల్చాలని అన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలు తెలియని నాయకుడు ఎమ్మెల్యేగా ఉండడం బాధాకరమైన విచారం వ్యక్తం చేశారు. ఈ పథకంతో ప్రజల మధ్య తగాదాలు సృష్టించడమే కాకుండా రానున్న రోజుల్లో లా అండ్ ఆర్డర్ సమస్య కూడా తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏ బంధు పథకమైన ప్రతి అర్హులైన లబ్ధిదారులకందే విధంగానే ప్రయత్నం చేయాలి కానీ ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉండకూడదని అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఏర్పడే ప్రభుత్వంలో ఈ అడుక్కుతినే పథకాలను కాకుండా ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే పథకాలను తీసుకువస్తారని కాబోయే ముఖ్యమంత్రి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. మల్కాపురం గ్రామంలో 66వ పోలింగ్ బూత్ కమిటీని వేసి దానికి అధ్యక్షులు మహేష్ నియమించారు. ఈ కార్యక్రమంలో మరో ఇంచార్జ్ ఏర్పుల అర్జున్, నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ పల్లె లింగస్వామి, సీనియర్ నాయకులు చుక్క రాములు, మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ ప్రజలు అప్రమత్తంగా ఉండండి: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి..



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 04 శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టే పనులపై ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటికి వెళ్లొదని, అత్యవసరం అయితేనే వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. డిప్యూటీ కమిషనర్లు దశరథ్, అరుణ, అధికారులు పాల్గొన్నారు.

## పట్టు పంచలకు హాజరైన రవీందర్ గౌడ్



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలోని మాల్ లో రెడ్డగోని వెంకటయ్య కుమారులకు పట్టు పంచలు కట్టించారు ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ దానికి ముఖ్య అతిథులు హాజరైన చింతపల్లి మండల టిడిపి అధ్యక్షులు యాచారం రవీందర్ గౌడ్ మండల గౌర అధ్యక్షులు యాదగిరి చారి ఉపాధ్యక్షులు తోటి సంతోష్ సహాయ కార్యదర్శి లస్కర్ జాంగిర్ ఎస్ నరసింహ గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డగొని పెద్దయ్య గ్రామ ప్రధాన కార్యదర్శి ఏదుల సాలయ్య గ్రామ సహాయ కార్యదర్శి ఏదుల బాలయ్య మరియు పార్టీ కార్యకర్తలు

## వినాయక నవరాత్రి ఉత్సవ కమిటీ ఏర్పాటు



**వలిగొండ సెప్టెంబర్ 5 శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామంలో శ్రీ బంగారు మైసమ్మ రజక సంఘం యూత్ 2023 వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షునిగా వడ్లకొండ శివకుమార్ గా కార్యదర్శిగా వడ్డమాని మధు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరగబోయే వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, అందరూ సమిష్టిగా పనిచేసి ఈ వినాయక చవితి ఉత్సవాన్ని విజయవంతం చేయగలరని ఆయన అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, కుల సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

**పెద్దవంగర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ మరియు మండల మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర సంజీవ ఆధ్వర్యంలో...**



**శుభ తెలంగాణ :** సోమవారం రోజున పెద్దవంగర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గ్రామ అధ్యక్షుడిగా గద్దల ఉప్పలయ్య,ముద్దసాని రవి, ఉపాధ్యక్షులుగా ఎడవెల్లి సోమిరెడ్డి, ప్రధానకార్యదర్శి కందుల యాకరాజు, కోశాధికారి అనపురం మల్లయ్య, సహాయ కార్యదర్శి నిమ్మల వీరన్న, యూత్ అధ్యక్షులు చిలుక సంపత్, పట్టణ అధ్యక్షులు అనపురం వినోద్, ఎదునూరి రవి,మందపురి సంతోష్,అనపురం రాజు,రంగు మురళి, బీసు హరికృష్ణ గ్రామ కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకే డబల్ బెడ్ రూమ్ లను కేటాయించాలి




ఎల్బీనగర్ బీఎస్పీ ఇంచార్జ్ జక్క 6యాదగిరి

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మంసూరాబాద్ డివిజన్లో గత మూడు రోజులుగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి నిరాహార దీక్ష చేస్తున్న ఎరుకల కులస్తులకు ఎల్బీనగర్ బీఎస్పీ ఇన్చార్జ్ జక్క యాదగిరి మద్దతు తెలిపారు. 288 డబల్ బెడ్ రూమ్ ఇండ్లలలో ఇప్పటివరకు అధికారులు 200 డబల్ బెడ్ రూమ్లను కేటాయించారని,88 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి అధికారులు లాటరీ పద్ధతి చేస్తారని అని తెలిసి ఇక్కడ స్థానికులు ఆందోళన చెందుతున్నారని, 30 సంవత్సరాలుగా స్థానికంగా ఉంటున్న ఎరుకల కులస్తులకే మిగతా 88 ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. 40 డబల్ బెడ్రూంలు స్థానికులకు కాకుండా స్థానికేతరులకు కేటాయించడం జరిగిందని, ఈ డబల్ బెడ్ రూమ్ లోను కూడా స్థానికేతల నుండి తీసుకొని ఆ 40 డబల్ బెడ్ రూములు కూడా ఇక్కడ ఉన్న స్థానికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగయ్య, స్వామి, మల్లేష్ పాపమ్మ, పార్టీ ప్రతినిధులు యాదయ్య, స్వామి, సత్యం, మహేష్, ధనుంజయ, యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**శుభ తెలంగాణ :** గీసుకొండ మండలం వంచనగిరి గ్రామానికి చెందిన. కేశెట్టి శరత్ కి ఇటీవల యాక్సిడెంట్ జరుగగా అది తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి తన వంతు సహాయంగా 5000 రూపాయలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి మండల ప్రధాన కార్యదర్శి. కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు. బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ దేవి పండుగ మహొత్సవానికి ఎమ్మెల్యే పైళ్ల కు ఆహ్వానం



**శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని మొగిలిపాక గ్రామంలో నిర్వహించబోతున్న బొడ్రాయి మరియు ముత్యాలమ్మ దేవి కళ్యాణ మహొత్సవానికి భువనగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మహొత్సవ ఆహ్వాన పత్రికను లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి అందించి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బిక్షపతి, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ ఎంపిటిసి రమేష్, సత్య రాములు ,మల్లేష్, వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## గజమాలతో రాజవర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాధ శంకర్ గౌడ్



**వలిగొండ సెప్టెంబర్ 5 శుభ తెలంగాణ :** వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా రెడ్ల రేపాక మాజీ సర్పంచ్ మాద శంకర్ గౌడ్ గజమాలవేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, చెరుకు శివయ్య, బోల్ల శ్రీనివాస్, దంతురి రఘునాథన్ గౌడ్, మార్కా సత్యనారాయణ గౌడ్, జువ్వగాని శ్రీనివాస్ గౌడ్, జోర్క సంజీవ, బందారపు వెంకటేష్ గౌడ్, బందారపు నవీన్ గౌడ్, కందుల లింగస్వామి, మాద పాండుగౌడ్, పొన్నం అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- బాధితుల కుటుంబాలను ఆదుకుంటున్న పంజాల రామాంజనేయులు గౌడ్



**వలిగొండ సెప్టెంబర్ 4 శుభ తెలంగాణ :** (వడ్డేమాన్ సురేష్)యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గుర్రాల దండి గ్రామానికి చెందిన మూడవత్ శంకర్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ సౌజన్యంతో వారి కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి 10.000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బీబీనగర్ మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్ కాంగ్రెస్ మండల నాయకులు ధరావత్ గోపి నాయక్ కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ సతీష్ నాయక్ గుర్రాల దండి గ్రామ శాఖ అధ్యక్షులు మేకల నరసింహ మేకల కుమార్ మూడవత్
శీను నాయక్ ఏర్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
5 సెప్టెంబర్ 2023
www.subhatelangana.in


# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న పంజాల రామాంజనేయులు గౌడ్

- కార్యకర్తలు నిరుత్సాహ పడొద్దు
- ఆపదలో ఆదుకుంటున్న పంజాల రామాంజనేయులు గౌడ్
- మండలంలోని పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ఏకైక నాయకుడు



**వలిగొండ సెప్టెంబర్ 4 శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో నాగెల్లి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మీకు మేమున్నామంటూ భువనగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ సహకారంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ కో కన్వీనర్ బద్దం సంజీవరెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లోడే వెంకటేష్, ఉపాధ్యక్షుడు మీసాల సుధాకర్ యూత్ అధ్యక్షుడు బంగారి మహిపాల్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు బందారపు రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ నెలపట్ల ముత్తయ్య మండల నాయకులు కాసోజు అనంత చారి పబ్బు రవీందర్ నర్రా రవి పగిళ్ల సుధాకర్ పబ్బతి వెంకటేష్, మీసాల చింటూ , నాగెల్లి స్వామి, నాగెల్లి శ్రీను, నాగెల్లి సాగర్, సత్యనారాయణ, సందీప్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నిర్వహించిన ఎంపీపీ జన్మదిన వేడుకలు...



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కవిత విజయ్ జన్మదిన వేడుకలు గౌరారం గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం యం లేని ఎంపీపీ కవిత విజయ్ తో కేక్ కట్ చేయించి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు 100 జరుపుకోవాలని దీర్ఘాయుష్తో చల్లగా ఉండాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ ,గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పటేల్, ఉప సర్పంచ్ సాయిలు, పంచాయతీ వార్డు మెంబర్ ఎల్లయ్య, కార్యకర్తలు సాయ గౌడ్, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహ సముదాయములో గల అసంఖ్యాక సమస్యలు పరిష్కరించండి. స్పందన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కు కాంగ్రెస్ పార్టీ వినతి.

**పల్నాడు ఇంఛార్జ్ సెప్టెంబర్ 5 శుభ తెలంగాణ :**పురపాలక సంఘ పరిధిలో గల టిడ్కో గృహ సముదాయములో అసంఖ్యాకంగా ఉన్న సమస్యలు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందన కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ కమిషనర్ గోవింద రావుకు వినతిపత్రం అందించారు. గృహ సముదాయములో నివాసం ఉంటున్న ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యల్లో గుట్టలు గుట్టలుగా పెరిగిన చెట్లు గా మారిన మొక్కలు, వీధి దీపాలు లేకపోవడం, డ్రైనేజీ సమస్యలు అనేవి అతి ప్రధానమైనవని చెట్లు గుట్టలుగా పెరిగిపోవడంతో పాములకు నిలయాలుగా మారాయని తక్షణమే జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమం చేపట్టాలని వినతి పత్రంలో కోరారు. అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్, వైద్యశాల, ప్రాథమిక పాఠశాలల నిర్మాణంలో జరుగుతున్న జాప్యం కారణంగా మొక్కలు చెట్లుగా పెరిగి, గుబురు పొదలుగా మారడంతో పాములకు నిలయాలుగా మారాయని అన్నారు. సమీప ప్రాంతంలోని గృహవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారని యుద్ధ ప్రాతిపదికన జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమం చేపట్టి ప్రజలలో నెలకొన్న భయాందోళన పోగొట్టాలని కోరారు. అంతేకాదు నిర్మాణ దశలో ఉన్న కమ్యూనిటీ హాల్, వైద్యశాల ప్రాథమిక పాఠశాలలను తక్షణమే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 500 కు పైగా గృహాలలో నివాసం ఉంటున్నందున త్వరలోవాటి సంఖ్య రెట్టింపు అవుతుంది అని అన్నారు. పట్టణానికి గృహసముదాయం మూడు కిలోమీటర్ల కి పైగా దూరం ఉన్నందున వారికి ప్రత్యేక పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని వార్డు సచివాలయం ఏర్పాటు చేయడం వాలంటీర్ల నియామకం చేపట్టి అక్కడున్న ప్రజల సమస్యలు పరిష్కరించడంలోను ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడడంలోను ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కాంగ్రెస్ నాయకులు వినతిపత్రంలో కోరారు అదేవిధంగా అపార్ట్మెంట్ అపార్ట్మెంట్ కి మధ్య పెద్ద ఎత్తున మొక్కలు పెరిగాయని వాటన్నిటిని తొలగించాలని ప్రత్యేకంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించి డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ వినతిపత్రం అందించిన వారిలో చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యం ప్రసన్న చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ షేక్ నసీరుద్దీన్ చిలకలూరిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# కర్చల్ గ్రామం నవ యువ నాయకుడు. దాడువై పవన్ కుమార్ సౌకరి.



**శుభ తెలంగాణ :**

**1.రిపోర్టర్:- మీ లక్ష్యం ఏమిటి.?**
నాయకుడు:- మా కర్చల్ గ్రామ ప్రజలకు సేవలదించడం మరియు గ్రామ ప్రజలకు తోడుగా నిలవడం.

**2.రిపోర్టర్:- మీ గ్రామ ప్రజలకు మీరు ఎలాంటి సేవాలాందిస్తున్నారు.?**
నాయకుడు:- నేను ఇప్పటి వరకు నాదగ్గరకు వచ్చిన నాగ్రామ ప్రజలకు నామీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వెన్నుతట్టి నిలుస్తున్నాను. నాదగ్గరకు వచ్చి వారి కష్ట నష్టలను వింటూ ఒక్కొకటి తిరుస్తూ వస్తున్నాను. మళ్ళీ వారి ఆరోగ్యం పట్ల ప్రాబ్లమ్మ్ వస్తే వారికి వెన్నుతట్టి నాకారులో తీసుకోని అత్యవసర సేవాలందిస్తూన్నాను. గత 2022 సంవత్సరంలో నాయొక్క సేవలను గుర్తించి సంగారెడ్డి లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నన్ను ఆహ్వానించి సంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర అధ్యక్షుల చేతుల మీదగా ఉత్తమ సేవ పురస్కరం అందిచడం జరిగింది.

**3.రిపోర్టర్:- మీ స్వాతగా మీ గ్రామంలో చేసిన కార్యక్రమలు ఏమి ఏమి ఉన్నాయి.?**
నాయకుడు:- 50000రూ00 రూపాయలతో మాగ్రామంలో యసి వాడాలో 100 మీటర్ల సంబందించి రెండు సిసి రోడ్లు వేసాను. అలాగే మాగ్రామంలో పీర్ల మాజిద్ కి 35000రూ00 రూపాయలతో మాజిద్ కి బాగుచేయడం జరిగింది. యంపి నిధులు కింద ఒక హైమాక్స్ లైట్ తీసుకరావడం జరిగింది. అతి త్వరలో ఇంక మూడు హైమాక్స్ వచ్చేవి ఉన్నాయి. మాగ్రామనికి చెందిన నిరుపేద కుటుంబం ఐన ఇద్దరి అనుకోకుండా బైక్ ఆక్సిడెంట్ ఐతే సంగారెడ్డిలో ప్రైవేట్ మంజీరా ఆసుపత్రిలో నేను దగ్గర ఉండి ఫ్రీగా ఆపరేషన్ చేయించడం జరిగింది. అలాగే కంటి చూపు సరిగ్గా కనిపించడం లేదు అని నాదగ్గరకు వస్తే స్వయంగా నాకార్లో నావెంటబెట్టుకొని హైదరాబాద్ లో సరోజిని కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించడం జరిగింది.చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి.

**4.రిపోర్టర్:- రాష్ట్ర ప్రభుత్వం పరంగా వస్తున్న పథకలు ప్రజలకు ఎలా అందిస్తున్నరు.?**
నాయకుడు:- తెలంగాణ గవర్నమెంట్ అందిస్తున్న పథకలు మాగ్రామ బిఆర్ యస్ మిత్రబృందం అందరం కలిసి చర్చించి మాట్లాడి నిరుపెద కుటుంబలని గుర్తించి అర్హత కలిగిన వారికి చేరావేస్తున్నాము.

**5.రిపోర్టర్:- కర్చల్ గ్రామనికి వచ్చే రోడ్ బాగులేదు అని ప్రజలంటున్నారు. రోడు గురుంచి మీ అభిప్రాయం.?**
నాయకుడు:- ఇది వాస్తవం అయిన క్వశ్చన్ అడిగినారు నాకు. నేను స్వయంగా సంగారెడ్డి నుండి ఈటీవీ న్యూస్ వారి బృందం పిలిపించాను. ఈటీవీ చానెల్స్ వారితో కెమెరా ముందు మాట్లాడడం జరిగింది. నేను మాట్లాడిన వీడియో చూసి ఆందోల్ నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సార్ నన్ను పిలుచుకొని త్వరలో సింగితం నుండి కర్చల్ వరకు అతిత్వరలో రోడ్డు పని స్టార్ట్ అవుతుంది అని చెప్పడం జరిగింది. ఎమ్మెల్యే గారు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు కూడా వేయడం జరిగింది. ఇప్పుడు ప్రజలకు రవాణా సౌకర్యం గురుంచి ఇబ్బంది లేకుండా పోయింది. నాకు ఎమ్మెల్యే గారు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు కంప్లీట్ చేసినందుకు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సార్ గారికి మనసుపూర్తిగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

**6.రిపోర్టర్:- మీగ్రామంలో నెలకొన్న సమస్యల గురించి మీ అభిప్రాయం.?**
నాయకుడు:- మాగ్రామంలో ఇంకా చేయవలసిన పనులు చాలా ఉన్నాయి. మాగ్రామంలో ఇంకా ఏమి ఏమి చేయాలి అనేది లిస్ట్ రాసుకోని పెట్టుకున్నాను అభివృద్ధి గురించి.

**7.రిపోర్టర్:- మీకు సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ అండదండాలు ఉన్నాయి అని విన్నాను. వారి మీద మీ అభిప్రాయం.?**
నాయకుడు:- నేను జడ్పీ చైర్మన్ మంజుశ్రీ %ఎ% జైపాల్ రెడ్డి గారి దగ్గరకు వెళ్ళితే. నాసొంత పనుల గురుంచి ఇప్పటి వరకు కూడా వెళ్ళాలేదు. నా గ్రామ ప్రజలు నామీద పెట్టుకున్న నమ్మకంతో వారికి నావెంటబెట్టుకొని వారి దగ్గరకు తీసుకవెళ్ళి మేడం గారితో మాట్లాడి సమస్యలు తీర్చాను. నాగ్రామంలో చదువుతున్నా పిల్లలకు హాస్టల్ లో సీట్స్ రాకపోతే వారి దృష్టికి తీసుకవెళ్ళితే మేడం సహకరించారు. ఒక వేళ నేను వేరే దగ్గర ఉండి మేడం గారి దగ్గరకు వేళ్ళకున్న ఫోన్ ద్వారా చెప్పడంతో కూడా సహకరించారు.

**8.రిపోర్టర్:- రాయికోడ్ మండలం బిఆర్యెస్ లీడర్స్ మీద మీ అభిప్రాయం.?**
నాయకుడు:- నేను రాజకీయ రంగం ప్రవేశం చేయకముందు నుంచి కూడా మానాన్న గారి మిత్రుడు అయినా పెద్దలు మందపూర్ గ్రామం పట్లోళ్ళ బస్వారాజ్ పాటిల్ గారు మాజి యంపిపి. మరియు రాయికోడ్ మండలం బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పెద్దలు ముందు నాకు గుర్తుపడతాడు కాబ్బటి నేను ఏపని ఉన్న తనతోనే చేసుకుంటాను నాకు నమ్మకంగా నేను నమ్మే లీడర్. నేను అర్ధరాత్రి ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేసి మాట్లాడుతాడు ప్రాబ్లెమ్ చెప్పిన తర్వాత చూదాం అనే మనిషి కాదు. చేదాం తప్పకుండ అని భరోసా ఇచ్చే లీడర్ అందుకే నేను తనకే ఎక్కువగా ఇష్టపడతాను.

**9.రిపోర్టర్:- సర్పంచ్ టికెట్ ఇస్తే పోటీ చేయదానికి మీ అభిప్రాయం.?**
నాయకుడు:- నాగ్రామ ప్రజలు అందరూ నిలబడు అని ఆశీర్వాదిస్తే పోటీ చేయదానికి నేను సిద్ధంగా ఉన్నాను. నా గ్రామ ప్రజలే నాబలం.నాగ్రామ ప్రజలే నా బలగం.

**10.రిపోర్టర్:-న్యూస్ ఇండియా రిపోర్టర్ దిగంబర్ అను నేను అడిగిన క్వశ్చన్ కి మీ విలువైన సమయం కేటాయించి మాకు ఇంటర్వ్యూ ఇచ్చిన కర్చల్ గ్రామం నవ యువకుడు దాడువై పవన్ కుమార్ సౌకరి గారికి ధన్యవాదములు.?**
నాయకుడు:- ధన్యవాదములు రాయికోడ్ మండలం న్యూస్ ఇండియా రిపోర్టర్ దిగంబర్ సార్.

# గిరిజన విద్యార్థిని విద్యార్థులకు కనీస సామర్థ్యాలకు ప్రణాళికలు కావాలి... ప్రతీక్ జైన్



**భద్రాచలం సెప్టెంబర్ 4 శుభ తెలంగాణ :** గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల కనీస సామర్థ్యాల అంచనా, బేసిక్ లెవెల్ వెలికితీయడానికి సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు త్వరితగతిన ప్రణాళికలు రూపొందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.

సోమవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ అధికారుల సమక్షంలో సుదూర మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈరోజు వచ్చిన అర్జీలలో పోడు భూముల పట్టాలు ఇప్పించడం కొరకు, గిరిజన రైతుబంధు రుణాలు జమ చేయుట కొరకు ,భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, ఒంటరి మహిళలకు జీవనోపాధి కల్పించుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు ఇప్పించుట కొరకు, గురుకులం కళాశాలలో ఇంటర్మీడియట్ సీటు ఇప్పించడం కొరకు, ఐదో తరగతిలో ప్రవేశాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పొందడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాల వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎం గా పనిచేయుటకు అవకాశం కల్పించడం కొరకు, కుటుంబాన్ని పోషించుకోవడానికి జీవన భృతి కల్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలన అధికారి భీమ్, ఎస్.ఓ సురేష్ బాబు, ఏపీవో పవర్ మునీర్ పాషా, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, హెచ్ ఈ ఓ దుర్గయ్య, డి ఈ హరీష్ రావు, ఏఈ వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల సిబ్బంది నరేందర్, ప్రమీల భాయ్, వెంకటేశ్వర్లు, సుగుణ, బాలమల్లు, మణికుమారి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జే ఆధ్వర్యంలో బర్త్ డే వేడుకలు..

**శుభ తెలంగాణ :**తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ %ఎ% 143 యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం బారాస నాయకులు (ఎంపీపీ భర్త )విజయ్ బర్త్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ అధ్యక్షులు నీలకంఠి లోక శ్రీనివాస్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు .అనంతరం పరస్పరం స్వీట్స్ తినిపించుకొని బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇలాంటి బర్త్ డే వేడుకలను నిండు నూరేళ్లు జరుపు కోవాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బారాస యూత్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు ఎంపీపీ భర్త కవిత విజయ్ జన్మ దినాన్ని పురస్కరించుకొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మహబూబ్ (బాబా) ఉపాధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సెక్రెటరీ అంజాత్ ,సహాయ కార్యదర్శి సాయి బాబా, కోశాధికారి అన్ను, సలహాదారులు ఆత్మకూరి భూమయ్య, వడ్ల రవి, గ్యార అంజి, నవీన్, పవర్ పండరి, మునీర్, శ్రీనివాస్, సాయిలు, అజీమ్ తదితరులు పాల్గొన్నారు



Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com